• మినీకథ

# చెల్లాయి



ఒక ఆదివారంనాడు సత్యం ఏదో పనుండి అతని ఆఫీస్ ఫ్రెండ్ కృష్ణమూర్తి ఇంటికి వెళ్ళాడు. వాళ్ళిద్దరూ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తారు. కృష్ణమూర్తికి ఒక కొడుకు, కూతురు. వాళ్ళిద్దరూ హాల్లో ఆడుకుంటు న్నారు. సత్యం ఇంట్లోకొచ్చి "మీ నాన్నగారున్నారా?" అనడిగాడు. "ఉన్నారు, రండి" అంటూ ఆ పిల్లాడు సోఫా చూపించాడు.

ఇంతలో కృష్ణమూర్తి స్నానం ముగించి అతని ప్రక్కగా కూర్చుంటూ, "చెప్పండి ఏమిటి సంగతి?" అన్నాడు. "వచ్చే నెలలో మా చెల్లెలి పెళ్ళి. మీరు తప్పక రావాలి?" అన్నాడు. ఇలా వాళ్ళు కాసేపు పిచ్చాపాటిగా మాట్లాడుకున్నారు. ఇంతలో కృష్ణమూర్తి భార్య సుమతి మూడు కప్పుల్లో కాఫీ తెచ్చి రెండు వాళ్ళకిచ్చి మూడోది తాను తీసుకుంది. సత్యం భార్య శైలజ, వారి పిల్లల గూర్చి అడిగింది. సత్యం మధ్యమధ్యలో వారి పిల్లలను గమనించసాగాడు.

అతను చిన్నతనంలో తన చెల్లెలితో ఆడుకున్న ఆటలు గుర్తొచ్చాయి. కానీ అప్పటి ప్రేమ ఆప్యాయతలు ఇప్పుడు కాస్త తగ్గినట్లు అనిపించాయి. సత్యం ప్రొద్దునే ఆఫీసుకెళ్ళిపోయి రాత్రి అలసిపోయి వస్తాడు. ఎవ్వరితో సరిగ్గా మాట్లాడే ఓపికే ఉండదు. చెల్లెలు రాధకి ఉత్తరాలు వ్రాసే అలవాటు కూడా తక్కువే. ఈ ఉద్యోగాలవల్ల కాస్త దూరమయినట్లు అనిపించింది.

సత్యం ఆ పిల్లవాణ్ణి పిలిచి "నీ పేరేంటమ్మా?" అని అడిగాడు. "మనోజ్ అండీ" వాడి సమాధానం. "ఏం చదువుతున్నావు?" "థర్డ్‌క్లాస్" అన్నాడు మనోజ్. "మీ చెల్లెలి పేరేంటి?" సత్యం అడిగాడు. "మా చెల్లినే అడగండి" అంటూ బైటికెళ్ళిపోయాడు. సత్యం నవ్వుకుని "నీ పేరేంటి పాపా?" అన్నాడు. "మృదుల" కళ్ళు తిప్పుతూ చెప్పిందా అమ్మాయి. "ఏం చదువుతున్నావు?" అన్నాడు. "యుకెజి" అందా అమ్మాయి. అలా చెప్పి మనోజ్ వద్దకెళ్ళి పోయింది. వాళ్ళు టెన్నిస్ ఆడుకోసాగారు.

సత్యం కృష్ణమూర్తి వైపు తిరిగి "మీ పిల్లలు చాలా బుద్ధిమంతుల్లా ఉన్నారే?" అన్నాడు. "ఏమో వాళ్ళ అల్లరి నేనైతే భరించలేకపోతున్నా" అన్నాడు నవ్వుతూ. ఇంతలో టెన్నీస్ కార్క్ వచ్చి హాల్లో గాజు గ్లాసుల అరలో పడింది. ఆ వేగానికి రెండు గ్లాసులు దొర్లి వచ్చి సత్యం వాచీ పగులగొట్టాయి. సత్యం చెయ్యి కొద్దిగా గీరుకుపోయింది. వాచీ నాశనం అయింది. కృష్ణమూర్తికి పిల్లలపై బాగా కోపం వచ్చి తిట్టడం మొదలుపెట్టాడు. సుమతి గాజు ముక్కలు ఎత్తుతోంది. సత్యం కృష్ణమూర్తిని ఫర్వాలేదని శాంతపరిచాడు. కాసేపాగి సత్యం "నా వాచీ పగులగొట్టావు కదా? దాని బదులు నాకేమిస్తావు?" అన్నాడు మనోజ్‌తో. "నా దగ్గరేం లేదు" అన్నాడు మనోజ్. "మీ నాన్నగారిని వెయ్యి రూపాయలు అడుగు" అన్నాడు సత్యం సరదాగా. "నేనడగను" అన్నాడు మనోజ్. "అయితే మీ చెల్లిని తీసుకెళ్ళిపోతా" అన్నాడు సత్యం. "అమ్మో! వెయ్యి రూపాయిలిప్పిస్తానుకానీ చెల్లిన ప్పలు ఇవ్వను" అంటూ మృధులని గట్టిగా పట్టుకున్నాడు వాడు. "నేను అన్నయ్యను వదిలి లాను" అంది ముద్దుగా మృదుల.

వాళ్ళ ఆప్యాయతకు ఎంతో సంతోషించి "ఇక వస్తానండి" అంటూ లేచాడు సత్యం.

'క్షమించండి, పిల్లలేదో అల్లరి చేశారు. మీకింకో వాచీ నేను కొంటాను" అన్నాడు కృష్ణమూర్తి. "ఫర్వాలేదు, పిల్లలేగా అదేం మనసులో ఉంచుకోకండి" అన్నాడు. సత్యం బయటికొస్తూ తన చెల్లి గురించి ఆలోచించసాగాడు. చిన్న తనంలోనే ఇంతటి ఆప్యాయతలుంటాయేమో! పెరిగేకొద్దీ బాధ్యతలు ఎక్కువవడంవల్ల దూరమవుతారేమో! అనుకున్నాడు. "అమ్మో! వెయ్యి రూపాయలిస్తా కానీ చెల్లినప్పలు ఇవ్వను" మనోజ్ తియ్యగా అన్న మాటలు గుర్తొచ్చి అతని మనసు ఎంతో ఆనందంతో నిండి పోయింది.

—వై.మాధురి


ప్రీమియర్ సూపర్ కెమెరా
కేవలం రూ. 350/ లకే
ప్రతి ఆర్డర్ పై రిస్ట్ వాచి ఉచితం



ఈ కెమెరా ద్వారా బ్లాక్ అండ్ వైట్ మరియు రంగుల ఫోటోలు తీసుకొనవచ్చును. ఫ్లాష్ వసతి కలదు. వివాహము, పార్టీలు, పిక్నిక్‌లు వంటి సందర్భములలో నెలకు రూ.5000 వరకు సంపాదించుకొనవచ్చును. కెమెరావెల రూ.350 నచ్చకపోయినచో ధర వాపస్ చేయబడును. తపాల ఖర్చులు అదనం.

ప్రతి ఆర్డర్ పై రిస్ట్ వాచి ఉచితం

GOPE TRADERS (P) P.O.: MAIRA BARITH (GAYA)

అద్భుతమైన ఉంగరం ఉచితం

మీరు చింతించు చున్నారా ? ఈరోజే మీరు మీ విచారాన్ని మర్చిపోండి ఉంగరాన్ని ధరించుటవల్ల మీరు కోరుకున్న స్త్రీ లేదా పురుషులు మీ వశమవగలరు. వ్యాపారము నందు లాభము, కోర్టు వ్యవహారములందు జయము, పరిక్షలందు ఉత్తీర్ణత, ఉన్నతమైన ఉద్యోగము, రోగము నుండి విముక్తి, కోరుకున్న వివాహము మరియు మీ సమస్త కోర్కెలు గ్యారంటీగా నెరవేరగలవు. వెంటనే పేరు, రాశి వ్రాస్తూ ఉంగరాన్ని ఫ్రీగా పొందండి. మరియు మీ జీవితాలను సుఖమయం చేసుకోండి.

SAGAR ASHRAM (P)
P.O.: MAIRA BARITH (GAYA)